TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 168 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, మే 19, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

- అప్పడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు
- అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం
- అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యం కాని హామీలు
- అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం
- పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం
- అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ



**అంబాలా/ముంబై,మే18(పీపుల్స్ మోటివేషన్):**

కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని

(మిగతా 2వ పేజీలో..)

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమల,మే18(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీవారి దర్శనానికి తిరుమలలో భక్తుల రద్దీ శనివారం కూడా కొనసాగింది. టోకెన్లు లేని భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. రింగు రోడ్డు మీదుగా శిలాతోరణం వరకు సుమారు 2 కిలోమీటర్ల వరకు క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు, పాలు తదితర సౌకర్యాలను అధికారులు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. తితిదే జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, తితిదే భద్రతాధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షిస్తూ ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ రద్దీ మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది. ఎన్నికలు ముగియడంతో భక్తులు తిరుమల దర్శనానికి వస్తున్నారు. దీంతో రద్దీ పెరుగుతోంది.

## సీసాల్లో డీజిల్, పెట్రలో అమ్మవద్దు

**అమరావతి,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నియామవళి ప్రకారం కంటెయినర్లు, సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపవద్దని సూచించింది. ఓట్ల లెక్కింపు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశించింది. పౌరసరఫరాలశాఖ ద్వారా రాష్ట్రంలోని పెట్రోల్, డీజిల్ బంకు యజమానులకు నోటీసులు అందాయి. అందులోని నిబంధనలు ఉల్లంఘిస్తే బంకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈసీ, పౌరసరఫరాలశాఖ ఆదేశాలను యజమానులందరూ తప్పనిసరిగా పాటించాలని డీలర్ల సమాఖ్య అధ్యక్షులు రావి గోపాలకృష్ణ కోరారు.

## ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం

- రాయబరేలీ, అమేథీలు గాంధీ కుటుంబంతో విడదీయలేనివి
- ఇక్కడి ప్రజలతో మాకు నిరంతర సంబంధాలు
- ఓటమి భయంతో తప్పకున్నారన్న విమర్శలకు కౌంటర్
- మోడీ భయంతోనే వదోదర వదిలి పెట్టారా అని ఎదురు ప్రశ్న
- మీడియ సమావేశంలో ప్రియాంక సూటిగా సమాధానాలు



**న్యూఢిల్లీ,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంపైనే తాను ప్రధానంగా దృష్టి కేంద్రీకరించానని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. అందువల్లే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను, సోదరుడు రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగితే బీజేపీ లాభ పడుతుందని అభిప్రాయపడ్డారు అయితే అమేఠీ, రాయ్‌బరేలీని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వదులుకోదని ఈ సందర్భంగా ప్రియాంక పేర్కొన్నారు. శనివారం న్యూఢిల్లీలో ప్రియాంక గాంధీ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు.. ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదంటూ అడిగిన ప్రశ్నకు ప్రియాంక గాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు.గత పక్షం రోజులుగా రాయ్‌బరేలీలో తాను ప్రచారం చేస్తున్నానని తెలిపారు. అలాగే రాయ్‌బరేలీతో గాంధీ ప్యామిలీకి గతం నుంచి సంబంధాలు ఉన్నాయని.. అవి కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. తాము రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించకపోయినా.. తాము ఇక్కడికి వస్తామని.., ప్రజలను కలుస్తామని..

(మిగతా 3వ పేజీలో..)

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



- సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- వరద నీటితో పొంగిపొర్లుతున్న నాలాలు
- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం
- ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరువాన
- బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్
- వాతావరణశాఖ వెల్లడి
- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన
- అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం
- సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం

7

## ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ

- బుల్‌డోజర్లు మావద్ద అయితే లేవు
- రెగ్గొట్టేవారిపై ఇసి చర్యలు తీసుకోవాలి
- ఇండియా కూటమి చట్టబద్ధంగా పాలిస్తుంది
- ముంబైలో ఉమ్మడి మీడియా సమావేశంలో ఖర్గే




**ముంబై,మే18(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీపీ-ఎస్‌పీ నేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేతో కలిసి ముంబైలో శనివారంనాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు. ఇప్పటి వరకూ మాదగ్గర బుల్డోజర్లు లేవు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రే స్వయంగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తాం. మేము రాజ్యాంగాన్ని అనుసరిస్తాం అని ఖర్గే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిజమైన పార్టీకి బదులు బీజేపీకి మద్దతిస్తున్న వర్గాలకు ఎన్నికల కమిషన్ గుర్తులను కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. నయవంచన, కుట్రలతో మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రే స్వయంగా దీనికి మద్దతిచ్చారని, మహారాష్ట్రలో ర్యాలీలు కూడా తీశారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. నిజమైన పార్టీల నుంచి గుర్తులు లాక్కుని బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు వాటిని కేటాయించడం వంటి నిర్ణయాలన్నీ మోదీ ఆదేశాల మీదే జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో 'ఇండియా' కూటమి పనితీరుపై ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 48 సీట్లలో 46 సీట్లు తమ కూటమి గెలుచుకుంటుందని, ప్రజలే స్వయంగా ఈ విషయం చెబుతున్నారని అన్నారు. తమ కూటమి బీజేపీని ఓడించి గరిష్టంగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఎన్నికల డైనమిక్స్‌పై అడిగిన ఒక ప్రశ్నకు ఖర్గే సమాధాన మిస్తూ, ఢిల్లీలో రెండు పార్టీలు బీజేపికి వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాయని, పంజాబ్‌లో వేర్వేరుగా పోటీలో ఉన్నాయని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం. బీజేపీని ఓడించడానికి ఏమి చేయాలో అది చేస్తాం అని ఖర్గే తెలిపారు. లోక్‌సభ ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని 6 నియోజకవర్గాల్లో మే 20న పోలింగ్ జరుగనుంది. ధులే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండీ, థానే నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.

## అకాల వర్షాలతో.. చల్లబడ్డ వాతావరణం

6

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ముప్పు ముంగిట కడెం ప్రాజెక్ట్

**వరుస సంఘటనలు జరుగుతున్నా మరమ్మత్తులకు నోచుకోలేని వైనం**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

కడెం ప్రాజెక్ట్‌ను వానకాలం టెన్షన్ వెంటాడుతోంది. జులై మాసం వచ్చిదంటేనే చాలు తొలకరి పలకరించింది మొదలు.. రెండు రోజుల వానలకే నిండుకుండలా మారి ముచ్చటగా మూడో వర్షానికి వరద ఉప్పెనలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతోంది కడెం. వరుసగా రెండేళ్ళు వరద కష్టాలను ఎదుర్కొన్న కడెం ముచ్చటగా మూడవసారి వరదలను తట్టుకునేందుకు సిద్దమవుతోంది. గత రెండేళు ్లగా నిధుల లేమితో కొట్టామిట్టాడుతూ, మరమ్మత్తులకు నోచుకోలేక వరదల్లో మునుగుతూ తేలుతూ ప్రయాణం సాగించింది కడెం ప్రాజెక్ట్. ఈసారి మాత్రం అలాంటి పరిస్థితులను బలంగా ఎదుర్కుంటానంటోంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం రాకతో సమయానికి నిధులు విడుదలవడంతో పాత కష్టాలకు చెక్ పెట్టి మరమ్మత్తులతో కొత్త హంగులద్దుకుంటోంది కడెం ప్రాజెక్ట్. అయితే మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతున్నాయి. వర్షకాలం ప్రారంభకంటే ముందే మరమత్తులు పూర్తి కాకుంటే మళ్లీ పాతకథ పునరావృతం కావడం పక్కా అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరి ఈసారైన జులై టెన్షన్.. కడెం ప్రాజెక్ట్ గట్టెక్కగలుగుతుందా..? తొలి వరద ముప్పును ఈసారి తట్టుకోగలుతుందా. ప్రస్తుత కడెం పరిస్థితేంటి.? కడెం ప్రాజెక్ట్.. నిర్మల్ జిల్లా పెద్దూరు మండలంలో కడెం నదిపై నిర్మితమైన పురాతన ప్రాజెక్ట్. 1949లో 9 గేట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టగా పదేళ్ల పాటు అత్యదిక కాలం నిర్మాణమై.. 1958లో వినియోగం లోకి వచ్చింది. అయితే వినియోగంలోకి వచ్చిన ఏడాదిలోనే డిజైన్ డిశ్చార్జిని మించి వరద ప్రాజెక్ట్ ను ముంచెత్తడటంతో ఉన్న 9 గేట్లకు అదనంగా మరో 9 గేట్లు అమర్చాలన్న ఆనాటి నిపుణుల సూచించారు. దీంతో 18 గేట్లతో నిర్మాణం పూర్తి చేసుకుని 1969లో పూర్తిస్థాయిలో సాగుకు అందుబాటులోకి వచ్చింది కడెం ప్రాజెక్ట్. అయితే 2022 లో భారీగా పోటెత్తిన వరదతో ప్రమాదంలో పడింది. జూలై 13 న వచ్చిన వరదలతో ఎక్కడ కొట్టుకు పోతుందో అన్న భయాన్ని కలిగించింది. ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 3 లక్షల క్యూసెక్కులు ఉండగా.. ఏకంగా 6 లక్షల క్యూసెక్కుల వరద ముంచెత్తడంతో ప్రాజెక్ట్ ప్రమాదపు టంచుల్లోకి చేరింది. ప్రకృతి పుణ్యాన ఏదోలా బయటపడింది. అయితే ప్రాజెక్ట్ ను కాపాడాల్సిన అధికారులు చేతులెత్తేయడం.. గత ప్రభుత్వం మరమ్మత్తులకు నిధులు విడుదల చేయకపోవడంతో వరుసగా రెండవ సారి కూడా ప్రమాదంలో పడింది. ఈ నేపథ్యంలో 65 ఏళ్లు దాటిన కడెం ప్రాజెక్టు భద్రమా..? కాదా? అనే అంశంపై అధ్యయనం చేసేందుకు రంగంలోకి దిగింది కేంద్ర డ్యాం సేఫ్టీ నిపుణుల కమిటీ. కడెం ప్రాజెక్టు ప్రధాన స్పిల్ వేను పునర్నిర్మించాలని సూచించింది. డ్యాం 18 వరదగేట్లను, కాలువ పరిస్థితులను, ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో, గేట్ల కౌంటర్ వెయిట్లు, రూప్స్, అదనపు స్పిల్‌వే సామర్థ్యం, గేట్ల విడుదల రూపకల్పన, లోడ్ డిశ్చార్జ్ లను క్షుణ్ణంగా పరిశీలించిన కమిటి కొత్త స్పిల్‌వే నిర్మాణం పక్కా చేపట్టాలని సూచించింది. అయితే ప్రభుత్వం మారడం తో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత రెండేళ్ల అనుభవాల దృష్ట్యా ప్రాజెక్టు 18 గేట్లను ఏకకాలంలో ఎత్తడానికి వీలుగా 5 గేట్లలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్ కు చేరడంతో వేసవి కాలం సాగు కు క్రాప్ హాలీడే ప్రకటించి మరమ్మత్తులు చేపట్టింది. ప్రాజెక్టు పరివాహక ప్రాంతం అంతా దట్టమైన అడవుల్లో ఉండటంతో.. ఎగువన మూడు ప్రాంతాల్లో రెయిన్ గేజ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, వాటిని ప్రాజెక్టు వద్ద ఉన్న స్కాడా కేంద్రానికి అనుసంధానం చేసింది ప్రాజెక్ట్ అధికార యంత్రాంగం. వరద సమాచారం అందుకోగానే గేట్లను ఏకకాలంలో తెరిచేందుకు సిద్దంగా 18 గేట్ల మరమ్మత్తులను వేగవంతం చేసింది. అయితే కడెం ప్రాజెక్ట్ కు అదిపెద్ద సమస్య విద్యుత్ వ్యవస్థ. కడెం ప్రాజెక్టు నిర్మించి 60 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఆనాటి విద్యుత్ వ్యవస్థతోనే నెట్టుకొస్తోంది ప్రాజెక్ట్ యంత్రాంగం. గతంలో వైరింగ్ వ్యవస్థ పని చేయక పలుమార్లు గేట్లు ఎత్తలేని పరిస్థితి నెలకొంది. బ్రిటిష్ కాలం నాటి వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, లైటింగ్ వ్యవస్థలతో తరచూ ఇబ్బందులు త లెత్తుతున్నాయని ప్రాజెక్ట్ సిబ్బంది చెపుతోంది. వాటి స్థానాల్లో కొత్త వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు సిబ్బంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 18 వరద గేట్లు ఉండగా, వీటిని అపరేట్ చేసేందుకు 450 కిలోవాట్ సామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్ కావాలి.. కానీ ప్రాజెక్ట్ కి 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ మాత్రమే ఉండటం.. అది కూడా గ్రామానికి లింకు ఉండడంతో తరచూ కరెంట్ సమస్య తలెత్తుతోంది. దీంతో విద్యుత్ వ్యవస్థ పై ప్రత్యేకంగా అదికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు నిపుణులు. తాజాగా రేవంత్ సర్కార్ కడెం ప్రాజెక్ట్ ను వరదల నుండి కాపాడుకుందేకు.. వరదలకు దెబ్బతిన్న ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.5.46 కోట్ల నిధులు విడుదల చేసింది. అయితే పనులు దక్కించుకున్న కంపెనీ మాత్రం మందకొడిగా పనులు సాగిస్తుండటం మరోసారి వానకాలం కష్టాలను మోసుకొచ్చేలా కనిపిస్తోంది. అయితే ప్రాజెక్ట్ పై ఉన్న 18 గేట్లలలో 9 ఇండియన్ గేట్లలో ఏడు ఇండియన్ గేట్లకు రూలర్స్ అమర్చారు.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మొత్తం 18 వరద గేట్లలలో ఇప్పటి వరకు 11 వరద గేట్లకు రబ్బర్ సీల్స్ అమర్చారు. 9 జర్మనీ గేట్లలో 7 గేట్లకు గేర్ బాక్సు అమర్చారు. మరో రెండింటికి అమర్చాల్సి ఉంది. మరో రెండు జర్మన్ మోడల్ వరద గేట్లకు కౌంటర్ వెయిట్లు, వైర్ రోప్స్ అమర్చాల్సి ఉంది. 9 జర్మనీ గేట్లలలో 7 గేట్లకు బ్రేక్ లైనర్స్ అమర్చగా.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మరో నాలుగు వరద గేట్లకు కొత్త మోటార్లు బిగించాల్సి ఉంది. వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, స్టార్టర్స్, ఎలక్ట్రికల్ పనులు ఇంకా పూర్తి కాలేదు. దీంతో జూన్ రెండో వారం లోగా ఈ పనులన్నీ పూర్తవుతేనే మరోసారి వరద ముంపు నుండి గెలిచి నిలిచే అవకాశం ఉంది. లేదంటే ముచ్చటగా మూడవసారి కూడా కడెంకు వరద కష్టాలు తప్పవు.. దిగువ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు కరువవక తప్పదంటున్నారు నిపుణులు. ప్రస్తుతానికి సివిల్ వర్క్ లో భాగంగా స్పిల్వే పనులు వేగంగా కొనసాగుతుండగా ఎలక్ట్రిక్ పనులు మరింత వేగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అంగన్‌వాడీ టీచర్ హత్య కేసు ఛేదించిన పోలీసుల

**అత్యాచారం చేసి, హత్య చేసినట్లు గుర్తింపు**

**నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు**

**ములుగు,మే18(పీపుల్స్ మోటివేషన్) :**

ములుగు జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగిన అంగన్వాడీ టీచర్ మర్డర్ మిస్టరీని 48 గంటల్లోనే పోలీసులు ఛేదించారు. ఆమె హత్య జిల్లాలో సంచలనం సృష్టించడంతో పోలీసులు సవాల్‌గా తీసుకున్నారు. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన ఆ మహిళ తాడ్వాయి శివారు అడవిలో దారుణంగా హత్యకు గురైంది. ఈ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి పోలీసులు 48 గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన రడం సుజాత అనే మహిళ తాడ్వాయి మండలం కాటాపూర్‌లో అంగన్ వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన సుజాత ఎంతసేపటికీ ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. విచారణ జరుపుతున్న క్రమంలోనే సుజాత శవమై విగతజీవిగా కనిపించింది. తాడ్వాయి మండలం నాంపల్లి శివారు అడవిలోకి తీసుకెళ్ళిన దుండగులు చున్నీతో గొంతు నులిమి హత మార్చారు. ఈ హత్యకు ముందు ఆమెపై అత్యాచారం జరిగిన ఆనవాళ్లు గుర్తించారు. అంగన్ వాడీ టీచర్ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కేవలం 48 గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. సీసీ కెమెరా ఫుటేజ్ / టెక్నికల్ డేటా ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు వివరాలు మీడియా ముందు వెల్లడించారు. నిందితులు ఇద్దరూ ఏటూరునాగరం మండలం రొయ్యూర్ గ్రామానికి చెందిన రామయ్య, జంపయ్యగా గుర్తించారు. కాటపూర్‌లో విధులు ముగించుకొని బస్సు కోసం ఎదురు చూస్తున్న సుజాత బస్సు మిస్సవడంతో రామయ్య తన బైక్‌పై తీసుకెళ్ళాడు. మార్గమధ్యలో తన స్నేహితుడు జంపయ్యతో కలిసి అత్యాచారం చేసి హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడు, బ్యాంక్ కార్డు అపహరించుకు పోయారు. సీసీ కెమెరా ఫుటేజ్‌తో పాటు, కాల్ డేటా ఆధారంగా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఈ మర్డర్ మిస్టరీని ఛేదించారు. 48 గంటలలోపే మర్డర్ మిస్టరీని ఛేదించిన తాడ్వాయి ఎస్ఐ బృందాన్ని జిల్లా ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్ అభినందించారు.

## మెదక్ అభ్యర్థి వెకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలి

**డిజిపిని కలిసి కోరిన రఘునందన్ రావు**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని బీజేపీ నేత రఘునందన్ రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వెంకట్ రామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చాడు. వెంటనే వెంకట్ రామిరెడ్డిని అరెస్టు చేయాలని డీజీపీని కలిసి రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వెంకట్ రామిరెడ్డికి సంబంధించిన మూడు కోట్లు తరలించినట్లు రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటివరకు వెంకట్ రామిరెడ్డిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంకట్ రామిరెడ్డిని ఎందుక అరెస్ట్ చేయడం లేదో.. ఆయనను ఎవరు కాపాడుతున్నారో చెప్పాలన్నారు. మంత్రి పొంగులేని వియ్యంకుడు కావడంవల్లే వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయడం లేదా... ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు అన్నారు. వెంకట్ రామిరెడ్డికి వ్యతిరేకంగా సాక్ష్యాలున్నా.. ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు.మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఆధారంగా వెంకట్ రామిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని రఘునందన్ రావు డీజీపీని కోరారు.

## కేబినేట్ భేటీకి ఇసి అనుమతి నిరాకరణ

**ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని వెల్లడి**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం కేబినెట్ భేటీ కానుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణ మధ్య విభజన వివాదాలు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చించేందుకు మంత్రి మండలి సమావేశం కావాలని నిర్ణయించింది. అయితే, ఓ వైపు లోక్ సభ ఎన్నికల కోడ్, మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సాగుతోన్న నేపథ్యంలో ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. అటు, లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. అనంతరం ఓట్ల లెక్కింపు ముగియనుంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికను దృష్టిలో పెట్టుకుని కేబినేట్ భేటీకి అనుమతి నిరాకరించింది.

## నిర్మాణ గోడ కూలి ఇద్దరు మృతి

**అనంతపురం,మే18(పీపుల్స్ మోటివేషన్):**

అనంతపురం జిల్లా కూడేరు మండలం గొటుకూరు దగ్గర ఓ ప్రవేట్ వెంచర్ ఆర్చ్ నిర్మాణ గోడ కూలి ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు అక్కడికక్కడే శనివారం మృతి చెందారు. మరొక కార్మికుడు ప్రణాపాయ స్థితిలో ఉంటే మరొకరిని అనంతపురంలోని ఆసుపత్రికి తరలి0చారు. కూలిన గోడలో మరో ఇద్దరు కూలీలు ఇరుక్కుపోయినట్లు సమాచారం. ఓ ప్రవేట్ వెంచర్ కు ఆర్చ్ నిర్మాణం కోసం పిల్లర్లు వేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అయితే మృతి చెందిన కార్మికులు బీహార్ చెందిన వారుగా చెబుతున్నారు.

## బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు




(మొదటి పేజీ తరువాయి)

ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారనీ, ఈరోజు పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభాలని చెప్పారు. నా దేశం, నా హిందుస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన.. దాన్ని అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతానావస్థకు చేరుతుందని చివరకు భారత్ దివాళా తీస్తుందని విమర్శించారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలు ఇస్తోంది. దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆ పార్టీ కన్ను పడింది. 50 శాతం వారసత్వ పన్ను విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ప్రజల ఆస్తిని ఎక్స్ రే తీసి, ఓట్ జిహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోంది. పది సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన రిపోర్ట్ కార్డు, 25 సంవత్సరాల దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం నా వద్ద ఉన్న ప్రణాళికలు ఒక వైపు, పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరో వైపు నిలబడ్డాం. ప్రజలు ఎటు వైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దైనా అతి కష్టంతో కూడుకున్న పనులు. వాటిని మా హయాంలో పూర్తి చేయగలిగాం. ఇవన్ని మీ విలువైన ఓటుని సరైన నాయకత్వానికి అప్పగించడం వల్లే అయ్యాయి. మరోసారి బీజేపీ సర్కార్‌ని ఆశీర్వదించండని ప్రధాని మోదీ ఓటర్లను కోరారు.

## టీఎస్ఎస్పీడీసీఎల్ ఇక నుంచి టీజీఎస్పీడీసీఎల్

- **చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా సాగుతున్న ఉద్యమ ఆకాంక్షలను రాష్ట్ర నామకరణం ప్రతిబింబించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. విధాన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు, సర్క్యులర్‌లు, నివేదికలు , ఇతర కమ్యూనికేషన్ మెటీరియల్‌లతో సహా అన్ని అధికారిక పత్రాలు ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయాల యొక్క అన్ని అధికారిక కమ్యూనికేషన్‌లలో టీఎస్ కి బదులుగా టీజీ నామకరణాన్ని ఉపయోగిస్తాయి. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర సంస్థలు, స్వయంప్రతిపత్త సంస్థలు , ఇతర ప్రభుత్వ సంస్థలకు తెలంగాణ నామకరణం తక్షణమే టీఎస్ స్థానంలో రాష్ట్ర అధికారిక ప్రాతినిధ్యంగా టీజీ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం శాఖలకు పంపిన మెమోలో, తక్షణమే అమలులోకి వచ్చేలా టీజీని రాష్ట్ర స్థాయిలో అధికారిక సంక్షిప్తీకరణగా స్వీకరించినట్లు ఆమె తెలిపారు. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం రెండవ ఉద్యమం ప్రారంభమైన ఆకాంక్షలను సముచితంగా ప్రతిబింబిస్తున్నందున, రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నామకరణంగా ఉపయోగించిన టిఎస్‌ని భర్తీ చేయాలని సంబంధిత అన్ని శాఖలను కోరింది. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో టీఎస్ స్థానంలో టీజీ పేరుతో లోగో మార్చింది ఎస్పీడీసీఎల్. అయితే.. భవిష్యత్ అవసరాలన్నింటికీ కమ్యూనికేషన్ ప్రామాణీకరణ ఉంటుందని, అధికారిక కమ్యూనికేషన్లన్నింటికీ రాష్ట్రాన్ని సూచించే టీజీని ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చీఫ్ సెక్రటరీ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో తెలిపారు. ఇప్పటికే ఉన్న స్టేషనరీ, పాత టీఎస్ నామకరణం ఉన్న ప్రింటెడ్ మెటీరియల్‌ను పరిశీలించాలని శాఖలను కోరారు. అధికారిక పత్రాల నుండి టీఎస్ యొక్క కాలపరిమితి భర్తీకి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మరియు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అధికారిక హోదా మరియు కమ్యూనికేషన్ మోడ్‌గా అప్డేట్ చేయబడిన టీజీతో ఓవర్ ప్రింటింగ్‌తో భర్తీ చేయాలని వారిని ఆదేశించారు.

## వనస్థలిపురం వద్ద రోడ్డుపై నిలిచిన నీరు

**భారీ వర్షంతో చెరువును తలపించిన రహదారి**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, నిజాంపేట్, ప్రగతినగర్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లో గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. వనస్థలిపురం చింతలకుంట వద్ద జాతీయరహదారిపై భారీగా వరదనీరు చేరడంతో చెరువును తలపించింది. దీంతో పనామా- ఎల్బీనగర్ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయ మేర్పడింది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాయి.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । మే । 19 । 2024





## శిరివెళ్ల మండలానికి సబ్సిడీ కింద 650 క్వింటాళ్ల జీలుగలు మంజూరు..

**- రేపటి నుండి పంపిణీకి చర్యలు**

**- ఏవో సుధాకర్**

**శిరివెళ్ల, మే 18 (పీపుల్స్ మోటివేషన్):-**

శిరివెళ్ల మండలానికి సబ్సిడీ విత్తనాల మంజూరయ్యాయని, సోమవారం నుండి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయాధికారి (ఏవో) సుధాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఆర్ బికే-3 లో సిబ్బంది తో సమావేశమై మాట్లాడారు. 650 క్వింటాళ్ల జీలుగలు మంజూరయ్యాయన్నారు. మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో జీలుగలు కావాల్సిన రైతులు సోమవారం నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జీలుగాలు ధర ఒక్క కేజీ రూ/-88, సబ్సిడీ ఒక్క కేజీకి రూ/-44 పోగా, రైతు రూ/-44 ఒక్క కేజీకి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వి హెచ్ఏ మౌనీష, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి భూమా అఖిల ప్రియ గెలుపొందాలని ఆలయాల్లో పూజలు



**శిరివెళ్ల, మే 18 (పీపుల్స్ మోటివేషన్):-**

వచ్చే నెలలో జరగబోయే ఓట్ల లెక్కింపులో టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయం సాధించాలని ఆళ్లగడ్డలోని శ్రీ సూర్య దేవాలయంలోని రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవతలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. బందారు విజయ భాస్కర్ వారి ఆధ్వర్యంలో సతి సమేతంగా భూమా అఖిలప్రియ కుటుంబ సభ్యుల పేర్లతో అర్చన జరిపించి పూజలు చేయించారు. తప్పకుండా ఆ దేవుని ఆశీస్సులతో భూమా అఖిలప్రియ విజయం సాధించాలని కోరారు. టీడీపీ నాయకులు మాజీ జెట్పిటీసీ సుద్దపల్లె చాంద్ బాషా, సోముల శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, కృష్ణమాచారి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబ్బడి ప్లేయర్స్‌కి స్నాక్స్ అరటిపండ్లు పంపిణీ చేసిన వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ యాదవ్





**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 18 (పీపుల్స్ మోటివేషన్) :**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ గ్రౌండ్ నందు వేసవి కాలం కబ్బడీ శిక్షణా శిబిరంలో ఉన్న ప్లేయర్స్ కి రెండు రోజులకు స్నాక్స్ అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది. గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ ప్లేయర్స్ అందరూ చదువుతో పాటు క్రీడలలో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈశ్వర్,ప్రణీత్,పవన్,గణేష్, ప్రవీణ్,అరవింద్ నాయుడు,కుమార్,శివ యాదవ్, కాబ్బడి ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం

▶ (మొదటి పేజీ తరువాయి)

వారితో మమేకమవుతాని ఈ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం తమపై అంత నమ్మకముందన్నారు. కేరళలోని వాయ్‌నాడ్ నుంచే కాకుండా గాంధీ ఫ్యామిలీకి కంచుకోట రాయ్‌బరేలీ నుంచి సైతం రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారని ఈ సందర్భంగా ప్రియాంక గుర్తు చేశారు. రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి తన తల్లి సోనియాగాంధీ దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ ఏడాది తొలినాళ్లలో ఆమె రాజ్యసభకు వెళ్లారని వివరించారు. తాను రాయ్‌బరేలీలో, రాహుల్ అమేఠీలో 15 రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే.. దేశవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రచారాన్ని ఎవరు నిర్వహిస్తారని ప్రియాంక ఈ సందర్భంగా ప్రశ్నించారు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేయడంపైన కానీ.. పార్లమెంటేరియన్ కావడంపై కానీ ఆలోచన లేదన్నారు. కానీ పార్టీ తనకు ఏ పని చేయమంటే.. ఆ పని చేసేందుకు తాను సిద్దమని ప్రియాంక గాంధీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు భావిస్తే.. అ క్రమంలో ఎన్నికల బరిలో దిగుతానని ప్రియాంక స్పష్టం చేశారు. మరోవైపు ప్రియాంక గాంధీ ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని అర్థమైందని.. అందుకే ఆమె ఎన్నికల బరిలో దిగలేదంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఆమె ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఏమి బీజేపీ చెప్పినట్లు నడుచుకోవడం లేదని.. బీజేపీ విమర్శలను ఖండించారు. ఇక అమేఠీని రాహుల్ గాంధీ వదిలి.. రాయ్ బరేలీని ఎంచుకోవడంపై బీజేపీ చేస్తున్న విమర్శలను ప్రియాంక తిప్పికొట్టారు. 2014లో ప్రధాని మోదీ గుజరాత్‌లోని వడోదరలో పోటీ చేశారని గుర్తు చేశారు. అనంతరం ఆయన వారణాసి నుంచే ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు. అంటే మోదీ వడోదరను భయంతో వదిలివేశారా?అని ప్రియాంక ప్రశ్నించారు. ఇక గత ఎన్నికల్లో అమేఠీ నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ.. బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ చేతిలో 55 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆ క్రమంలో అమేఠీలో మరోసారి రాహుల్ బరిలో దిగితే ఇరానీ చేతిలో ఓటమి తప్పదని భయపడ్డారని .. అందుకే రాహుల్ గాంధీ ఈ సారి రాయబరేలి నుంచి బరిలో దిగారంటూ బీజేపీ ఆరోపణలు సందిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీ పైవిధంగా స్పందించారు.

## ఇసి అనుమతి కోసం రాత్రి 7గంటల వరకు ఎదురుచూపులు

**కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌సి నివేదికపై సిఎం మంత్రులతో చర్చ**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినెట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు. ఇసి అనుమతి లేని కారణంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీని రద్దు చేశారు. శనివారం సాయంత్రం మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించిన అజెండాను కూడా సీఎస్ సిద్ధం చేశారు. కానీ, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లి పోయారు. ఈసీ అనుమతి వచ్చినప్పుడే కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఎల్లుండి లోపు ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి దిల్లీ వెళ్లి ఈసీ అనుమతి కోరాలని సీఎం నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పాటు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న ఉండటంతో కేబినెట్ సమావేశానికి ఈసీ అనుమతించలేదని సమాచారం. శనివారం మధ్యాహ్నం కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కానీ ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేబినెట్ సమావేశానికి అనుమతించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈసీని కోరింది. కానీ శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి అనుమతి రాలేదు. ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కేబినెట్ భేటీ నిలిచిపోయింది. ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినెట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినెట్ భేటీ జరగలేదు. దీంతో చేసేదిలేక సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసుకుంది. కానీ తెలంగాణ కేబినేట్ సమావేశం వాయిదా పడింది. ఈసీ స్పందించకపోవడంతో మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసినట్లు సర్కార్ తెలిపింది. ఇదిలావుంటే పర్మిషన్ పై క్లారిటీ రాకపోవటంతో.. సెక్రటేరియట్ లో ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, కొండా సురేఖ సహా.. ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే, ఈ సమీక్ష అనంతరం కొద్దిసేపు వేచి చూసిన సీఎం, మంత్రులు.. అప్పటికీ ఈసీ నుంచి క్లారిటీ ఇవ్వకపోవడంతో సచివాలయం నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో కొన్ని కీలక అంశాలను చర్చించలేకపోయామన్నారు. కేబినెట్ భేటీపై సోమవారం లోగా ఈసీ అనుమతి కోసం వేచి చూస్తామన్నారు. అవసరమైతే.. మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలుస్తామని సీఎం చెప్పారు.

## దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కల్పించాలి: ఏఐఎస్ఎఫ్



**కర్నూలు, మే 18 (పీపుల్స్ మోటివేషన్):-**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కల్పించాలని అఖిలభారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షుడు డి. సోమన్న ఆదివారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా చాలామంది విద్యార్థులు మంచి చదువు కోసం క్రమశిక్షణ కోసం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో దరఖాస్తు చేసుకుంటూ ఉన్నారని చాలామంది విద్యార్థులు ఇప్పటికే ఒక ఛాన్స్ అయిపోవడం వలన వాటిలోన వారికి సీటు రాకపోవడంతో చాలా నిరాశ పడుతున్నారని అని తెలిపారు. ఇదివరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో చాలామంది విద్యార్థులు తల్లిదండ్రులు వారి సొంత ప్రాంతాలను వదిలి వేరే ప్రాంతాలకు వలస వెళ్తున్నారు అని వారు వెళ్లే పరిస్థితుల్లో ఇంటిదగ్గర పిల్లల్ని వదిలి వెళ్లలేనటువంటి పరిస్థితి ఏర్పడిందని దీంతో చాలామంది విద్యార్థుల చదువు మధ్యలోనే ఆగిపోతుంది అని అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులలో కూడా కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో అయితే వారి పిల్లలు సురక్షితంగా ఉండగలరన్న ఉద్దేశంతో విద్యాలయంలో జాయిన్ చేయడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని కాబట్టి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు వచ్చేలా చర్యలు చేపట్టాలని కర్నూలు అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు బాలాజీ, షఫీ, సూరి ,మౌలాలి , దుర్గన్న తదితరులు పాల్గొన్నారు.

# రాయబరేలితో మాకు చిన్ననాటి అనుబంధం

**సోదరితో సంభాషణలను ఎక్స్‌లో పోస్ట్ చేసిన రాహుల్**

**న్యూఢిల్లీ,మే18(పీపుల్స్ మోటివేషన్):**

రాయబరేలితో తన కుటుంబ సభ్యులకు, తనకు ఉన్న అనుబంధాన్ని, తన చిన్ననాటి జ్ఞాపకాలను ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి తన సోదరి ప్రియాంక గాంధీకి, తనకు మధ్య జరిగిన సంభాషణల వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. దేశం సాధించిన పురోగతిలో రాయబరేలిది కీలక పాత్ర అని, ఒకప్పుడు స్వాతంత్య్ర పోరాటంలో ఈ ప్రాంతం దిశానిర్దేశర చేసిందని, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలకు కూడా కేంద్రంగా ఉండేదని రాహుల్ ఈ వీడియోలో పేర్కొన్నారు. రాయబరేలి నుంచి మరోసారి దేశానికి పురోగతి, అభివృద్ధి పథాన్ని చూపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ÷ాజకీయాలు, కుటుంబ సంబంధాలపై బీజేపీ నేతలపై పరోక్షంగా రాహుల్ విసుర్లు విసిరారు. తన కుటుంబ సభ్యులను తాను గౌరవిస్తానని, అందరితో మంచి సంబంధాలు కొనసాగిస్తుంటానని, తమ మధ్య రాజకీయాలకు తావుతుండదని చెప్పారు. 'మీరు కుటుంబ సభ్యులకు గౌరవం ఇవ్వకపోతే బయట సత్సంబంధాలు కొనసాగించలేరు. నిత్య జీవితంలో మీరు అబద్దాలు చెబుతూ పోతుంటే రాజకీయాల్లోనూ అబద్దాలు అలవాటుగా మారుతాయి' అని రాహుల్ అన్నారు. రాయబరేలి వెళ్లనప్పుడు తాను, ప్రియాంక అక్కడ గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటామని, నానమ్మ జ్ఞాపకాలు, నాన్నకు ఇష్టమైన జిలేబీలు, ప్రియాంక తయారు చేసిన కేకులు, ఇలా ఎన్నో మధుర జ్ఞాపకాలు మా కళ్ల ముందు మెదులుతుంటాయని రాహుల్ చెప్పారు. ఇవన్నీ నిన్నే జరిగినట్టు అనిపిస్తుంటుందన్నారు. తమకు చిన్నప్పటి నుంచి రాజకీయాలతో ప్రగాఢమైన అనుబంధం ఉందని, అయితే తమ మధ్య ఎప్పుడూ రాజకీయాలకు తావులేదని ఆ వీడియోలో తెలిపారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, ప్రగతి, అభివృద్ధి లక్ష్యంగా ఓటనే బలమైన ఆయుధాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో దృష్టిని మళ్లించకండి. అర్జునుడు లక్ష్య సాధన కోసం ఏ విధంగా చేపకంటికి గురిపెట్టాడో, ప్రజలు కూడా అభివృద్ధి అనే లక్ష్యంపై దృష్టి సారించాలి. ఓటనే బలమైన ఆయుధం మీ చేతుల్లో ఉంది. దానిని సమర్థవంతంగా ఉపయోగించుకోండి, మీ భవిష్యత్తులో మార్పును ఆహ్వానించండని ప్రియాంక పిలుపునిచ్చారు.

## సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం

**అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు**

**బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు**

**వరంగల్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

బియ్యం టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ టెండర్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.అధికార కాంగ్రెస్ నేతలు చేతి వాటంతో టెండర్లు నిర్వహిస్తున్నారని విమర్శించారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సుదర్శన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వాటా పేరుతో మిల్లర్లను దోపిడీ చేస్తున్నారని.. ఇందులో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ హాస్టళ్లకు సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం జరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వం రైస్ మిల్లర్లను వేధిస్తోందని ÷ర్ అయ్యారు. ఢిల్లీకి, ముఖ్యమంత్రి పేషీకి మూటలు పంపించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం కిలో ధర 42రూపాయలు ఉందని.. కానీ 57రూపాయలు టెండర్ కోట్ చేయడంలో మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. పది పైసల తేడాతో నాలుగు ప్రైవేట్ కంపెనీలు టెండర్లు దక్కించుకున్నాయని ఆరోపణలు చేశారు. ఇందులో వెయ్యికోట్ల కుంభకోణం జరిగిందని.. ఈ విషయంపై అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయకుండా మీనామేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వం సంరక్షణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# రాకేశ్ రెడ్డి మంచి ప్రజాసేవకుడు

- **ఎమ్మెల్సీగా గెలిపించాలని కెటిఆర్ వినతి**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఈరోజు తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు. అద్భుతమైన వాగ్దాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించారు. సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కోసం రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ అనే ఫ్రీ కోచింగ్ యాప్‌ను రూపొందించి ఉచితంగా అందజేశారు. హన్మకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారు. టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల, హక్కులపై బలంగా గళం విప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కరోనా మహమ్మారి సమయంలో, వరంగల్‌లో వరదలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందించారు. ఇండస్ ఫౌండేషన్ ద్వారా ఓరుగల్లులో కూచిపూడి, పేరిణి లాంటి నృత్య కళలను, పల్లె సంస్కృతులను, సాహిత్యాన్ని, మన జానపద కళారూపాలను పరిరక్షించడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాకేష్ రెడ్డి.. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సరైన చాయిస్. యువకుడు, ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే తత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్న రాకేష్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మీ మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికే వేసి.. వారిని గెలిపించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## కాణిపాకం ఆలయానికి పోటెత్తిన్న భక్తులు

- **దర్శనానికి కనీసం 5గంటలు వేచిచూడాల్సిందే**

**తిరుపతి,మే18(పీపుల్స్ మోటివేషన్):**

తిరుపతికి వస్తున్న భక్తుల పరిసర క్షేత్రాలను కూడా సందర్శించడంతో తిరుమలతో పాటు పలు ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవుల్లో తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటోంది. దీనికితోడు ఇటీవలే ఎన్నికలు ముగియడంతో భక్తుల రాక పెరుగుతోంది. ఈ క్రమంలో తిరుమలతో పాటు చుట్టు పక్కల ఉన్న ఆలయాలను కూడా సందర్శిస్తుంటారు. దీంతో కాణిపాకం, శ్రీకాళహస్తి లాంటి ఆలయాల్లో కూడా వేసవి సమయంలో రద్దీ పెరుగుతూ ఉంటుంది. తాజాగా కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గుడికి భక్తులు పోటెత్తారు. సర్వ దర్శనానికి సుమారు 5గంటల సమయం పడుతోందని సమాచారం. వేసవి సెలవులు కావటంతో క్యూ లైన్లో పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడలేక సామాన్య భక్తులు, చంటి బిడ్డల తల్లులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.క్యూ లైన్ల వద్ద కనీస సదుపాయాలు ఏర్పాటు చేయకపోవటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా భక్తులు పోటెత్తడంతో ఆలయం కిటకిటలాడుతోంది. సర్వదర్శనం క్యూ లైన్లు మాత్రమే కాకుండా రూ.50, రూ.100 క్యూ లైన్లు కూడా రద్దీగా ఉన్నాయి. ఆలయ అధికారులు విఐపిల సేవలో తరిస్తూ సామాన్య భక్తులను విస్మరిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వేసవి సమయంలో రద్దీకి అనుగునంగా తగిన ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

- **అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం**
- **ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరు వాన**
- **బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్**
- **వాతావరణ శాఖ వెల్లడి**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

నగరంతో పాటు పలు తెలంగాణ జిల్లాల్లో మళ్లీ వర్షం మొదలైంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరువాన కురిసింది. భూపాలపల్లి జిల్లాలో కూడా మరోమారు వర్షం దంచికొట్టింది. శనివారం మధ్యాహ్నం నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం క్రమంగా ఎక్కువైంది. గచ్చిబౌలి, మాదాపూర్, చందానగర్ , మియాపూర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, అమీన్పూర్ బిహెచ్ఎల్ తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. బషీర్ బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో కుండపోత వర్షం కురిసిన సంగతి తెలిసిందే. భారీ వర్షానికి మహానగరంలో జనజీవనం స్థంభించిపోయింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై నీరు చేరుకుని చెరువులను తలపించింది. దీంతో వాహనాదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ముందుకు కదలలేక భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇక, రాష్ట్రంలోని పలు జిల్లాలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పంటనష్టం జరిగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వాపోతున్నారు. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించనున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

## పెళ్లి బట్టలకు వెళ్లి అనంతలోకాలకు

- **రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దర్మరణం**

**అనంతపురం,మే18(పీపుల్స్ మోటివేషన్):**

మరికొద్ది రోజుల్లోనే ఆ ఇంట పెళ్లి జరగనుంది. ఇంతలోనే విధి వక్రించింది. పెళ్లి బట్టలు కొనుగోలు చేసి వస్తుండగా ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అనంతపురం జిల్లా గుత్తి సమీపంలో శనివారం ఉదయం ఈ విషాద ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురంలోని రాణినగర్ కు చెందిన ఏడుగురు హైదరాబాద్ నుంచి అనంత జిల్లాకు కారులో బయలుదేరారు. ఈ క్రమంలో గుత్తికి 4 కిలోమీటర్ల దూరంలో ఓ దాబా వద్ద కారు అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టి ప్రమాదానికి గురైంది. అదే సమయంలో అనంత నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న లారీ, ఈ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు స్పాట్ లోనే చనిపోగా.. మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కారు డ్రైవర్ నిద్ర మత్తే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులు అల్లీ సాహెబ్ (58), షేక్ సురోజ్ బాషా (28), మహ్మద్ అయాన్ (6), అమాన్ (4), రెహనాబేగం (40)గా గుర్తించారు. కాగా, ఈ నెల 27న షేక్ సురోజ్ బాషా వివాహం జరగనుండగా.. పెళ్లి బట్టలు తీసుకునేందుకు వీరు హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో తీవ్ర విషాదం నెలకొంది.

## పల్నాడు జిల్లా కలెక్టర్‌గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీ

- **మూడు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం**
- **తిరుపతికి హర్షవర్ధన్, పల్నాడుకు మల్లికాగార్గ్**
- **అనంతపురం ఎస్పీగా గౌతమిశాలి**

**అమరావతి,మే18(పీపుల్స్ మోటివేషన్):**

పల్నాడు జిల్లా కలెక్టర్‌గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీతో పాటు మూడు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్, అనంతపురం ఎస్పీగా గౌతమి సాలిని నియమించింది. ఏపీలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘంతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీతో భేటీ తర్వాత అసహనం వ్యక్తం చేస్తూ మూడు జిల్లాలకు చెందిన కీలక ఉన్నతాధికారులపై కొరడా ఝుళిపించింది. పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీలపై సస్పెన్షన్ వేటు వేసిన ఈసీ.. ఇద్దరినీ వెంటనే విధుల్లోంచి తప్పించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది. అలాగే, పల్నాడు జిల్లా కలెక్టర్, తిరుపతి ఎస్పీలను బదిలీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఏపీలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన అల్లర్లు తీవ్ర కలకలం రేపాయి. పోలింగ్ జరిగిన మరుసటి రోజు కూడా చాలా చోట్ల టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చోటు చేసుకుంది. ఈ అల్లర్లను సీరియస్ గా తీసుకున్న ఈసీ ఆయా జిల్లాల ఎస్పీలను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ చేసిన ఎస్పీల స్థానంలో కొత్త ఎస్పీలను నియమిస్తూ ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్, పల్నాడు జిల్లా ఎస్పీగా మల్లికాగార్గ్, అనంతపురం జిల్లా ఎస్పీగా గౌతమిశాలిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పల్నాడు జిల్లా కలెక్టర్ గా లట్కర్ శ్రీకేష్ బాలాజీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ ముగిసిన తర్వాత పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో అల్లర్లు జరిగాయి. దీంతో ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు చేపట్టి మూడు జిల్లాల్లో ఉన్న ఎస్పీలను బదిలీ చేసింది. దీంతో ఈ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఎస్పీ స్థాయి ఐపీఎస్ అధికారులు లేరని.. మూడు పోస్టులకు ఏపీ ప్రభుత్వం ఐదుగురు పేర్లతో కూడిన ప్యానల్‌ను పంపించింది. శనివారం ఉదయం మళ్లీ సీఎస్ జవహర్‌రెడ్డికి ఎన్నికల కమిషన్ లేఖ పంపించింది. ఒక్కో ఎస్పీ పోస్ట్‌కు ముగ్గురు పేర్ల చొప్పున ప్యానల్ పంపాల్సిందేనని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఒక్కో ఎస్పీ పోస్ట్‌కు ముగ్గురేసి అధికారుల పేర్లను సీఎస్ పంపించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పల్నాడు, అనంతపురం, తిరుపతి ఎస్పీ పోస్ట్‌లకు ఎన్నికల సంఘం ఎస్పీలను నియమించింది. పల్నాడు జిల్లాకు కొత్త కలెక్టర్‌గా లత్కర్ శ్రీకేశ్ బాలాజీని ఎన్నికల కమిషన్ నియమించింది. మరోవైపు ఇప్పటివరకు పల్నాడు కలెక్టర్‌గా ఉన్న తొలేటి శివశంకర్‌ను ఇటీవల ఈసీ బదిలీ చేసిన విషయం తెలిసిందే. పల్నాడులో జరిగిన హింసాత్మక సంఘటనలు నేపథ్యంలో శివశంకర్‌ను బదిలీ చేశారు.

## భూభాగోతంతో ఆలయ పూజారి కిడ్నాప్

- **చిత్రహింసలు పెట్టి కట్టిపడేసిన దుండుగుల**
- **తప్పించుకుని వచ్చి పోలీసులకు ఫిర్యాదు**

**చిత్తూరు,మే18(పీపుల్స్ మోటివేషన్):**

కొందరు దుర్మార్గులు తాము చేసిన పని ఎక్కడ బయటపడుతోందననే భయంతో ఓ గుడి పూజారిని కిడ్నాప్ చేశారు. ఆపై చిత్రహింసలకు గురి చేశారు. తాము పోలీసులమంటూ వచ్చి తీసుకెళ్లిన దుండగులు.. నరకం చూపించారు. ఎలాగోలా వారి చెర నుంచి పూజారి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించగా.. అసలు విషయం బయటపడింది. ఇంతకీ పూజారిని ఎవరు కిడ్నాప్ చేశారు? ఎందుకు కిడ్నాప్ చేశారని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని గంగాదర నెల్లూరు మండలం అంకాల పరమేశ్వరి గుడి పూజారి రామచంద్రన్‌ను దుండగులు కిడ్నాప్ చేశారు. 15 రోజుల ముందు కిడ్నాప్ జరగగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు చెప్పిన వివరాల ప్రకారం.. నిందితులు కొందరు తమిళనాడు పోలీసులమంటూ వచ్చారు. అలా తీసుకెళ్లిన దుండగులు.. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురి చేశారు. వారి నుంచి తప్పించుకుని బటయపడిన రామచంద్రన్.. పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు 12 మంది నిందితులపై కిడ్నాప్, హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కిడ్నాప్ ఘటనలో ప్రధాన నిందితుడు కొత్తపల్లి మిట్ట వద్ద గల స్మార్ట్ డివి చైర్మన్, అగరమంగళం అంకాల పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ చైర్మన్ తాళ్ల దీపక్ కుమార్‌గా గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడైన దీపక్ కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో అగరమంగళం గ్రామస్తుడు రామచంద్రన్.. గతంలో అంకాల పరమేశ్వర ఆలయ పూజారిగా ఉన్నారు. అగర మంగళం అంకాల పరమేశ్వరి ఆలయ భూములను దీపక్ కుమార్ మాయమాటతో లాగేసుకుని ట్రస్ట్ ఏర్పాటు చేశాడు. అయితే, ప్రస్తుతం రామచంద్రన్ ఎదురు తిరుగుతాడేమోనన్న భయంతో అతన్ని కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు నిందితులు. దీపక్ కుమార్ తమిళ పోలీసుల పేరు చెప్పి తనను తీసుకెళ్లారని, చిత్రహింసలకు గరి చేసి.. మత్తు మంది ఇచ్చి చంపే ప్రయత్నం చేశారని బాధితుడు రామచంద్రన్ ఆరోపించాడు. అయితే, రామచంద్రన్ కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించడంతో అసలు కథ అడ్డం తిరిగింది. వారిపై కేసు నమోదైంది.

## ఫైర్ క్రాకర్ రేవంత్ రెడ్డి

- **సోషల్ మీడియాలో రామ్‌గోపాల్ వర్మ కామెంట్**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో దిగిన ఫోటోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం వర్మ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రతీ సంవత్సరం దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినం సందర్భంగా మే 4న డైరెక్టర్స్ డే జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సంవత్సరం కూడా ఘనంగా జరిపేందుకు డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సంవత్సరం మే 4 కాకుండా మే 19న జరుపాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం డైరెక్టర్స్ అసోసియేషన్ లో ఉన్న కొంతమంది డైరెక్టర్స్ కలిసి ప్రముఖుల వద్దకు స్వయంగా వెళ్లి ఆహ్వానం అందిస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించేందుకు పలువురు దర్శకులు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి ఆహ్వానం అందించారు.ఇక్కడ విశేషం ఏంటంటే.. రేవంత్ రెడ్డిని కలవడానికి వెళ్లిన వారిలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా ఉన్నారు. సాధారణంగా ఆర్జీవీ ఇలాంటి కార్యక్రమాలకు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడు. అలాంటిది ఆయనే స్వయంగా వెళ్లి ఆహ్వానం అందించడం చర్చనియ్యాంశంగా మారింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో దిగిన ఫోటోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. నా ప్రియ మిత్రుడు, ఫైర్ క్రాకర్ గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసాను.. అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం వర్మ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ఉత్తరాంధ్ర పర్యటనలో సిఇసి ముఖేశ్ కుమార్ మీనా

- **ఆంధ్రావర్సిటిలో స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన**
- **మూడంచెల భద్రత కొనసాగించాలని ఆదేశం**

**విశాఖపట్టణం,మే18(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా రెండు రోజుల ఉత్తరాంధ్ర పర్యటన కొనసాగుతోంది. విశాఖ ఆంధ్రా యూనివర్శిటీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులకు మీనా సూచించారు. విశాఖపట్టణం పార్లమెంటుతో పాటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్టాం÷-రగ్ రూమ్‌లను తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, వాటికున్న సీళ్లను సునిశితంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం లాగ్ బుక్‌లో సంతకం చేశారు. మూడెంచల భద్రతను పాటించాలని, ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్‌కు సూచించారు. అనధికార వ్యక్తులను స్టాం÷-రగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల జాగ్రత్తలు వహించాలన్నారు. పర్యటనలో భాగంగా అక్కడి పరిస్థితులను, జిల్లా యంత్రాంగం తరఫున చేపట్టిన చర్యలను సీఈవోకు కలెక్టర్, పోలీసు కమిషనర్ వివరించారు. విశాఖ నుంచి ఎన్నికల అధికారి శ్రీకాకుళం వెళ్ళారు. రేపు విజయనగరం జిల్లాల్లో పర్యటిస్తారు.

## కదులుతున్న బస్సులో మంటలు

**9 మంది సజీవ దహనం**

**ఛండీగఢ్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

కదులుతున్న బస్సులో మంటలు అంటుకోవడంతో 9 మంది సజీవ దహనమైన సంఘటన హర్యానాలోని కెఎంపి ఎక్స్‌ప్రెస్ హైవేపై జరిగింది. పోలీసులు తెలిపిని వివరాల ప్రకారం?. ప్రవేటు బస్సు 60 మంది ప్రయాణికులతో ఉత్తర ప్రదేశ్‌లోని మథుర నుంచి పంజాబ్‌లోని జలంధర్‌కు వెళ్తోంది. హర్యానాలోని కెఎంపి ఎక్స్‌ప్రెస్ హైవే పైకి రాగానే బస్సులో మంటలు చెలరేగాయి. చూస్తుండగా మంటల్లో 9 మంది సజీవ దహనం కాగా 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. షార్ట్ సర్క్యూట్‌తోనే ఈ ప్రమాదం జరిగిందిన పోలీసుల వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిని వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మే । 19 । 2024



# ప్రజ్వల్ కేసులో నోరు విప్పిన దేవేగౌడ

**ఈ కేసులో ఉన్న ఇతరులు కూడా శిక్షార్హులే**

**ఎవరు దోషులైనా తప్పించుకోరాదని వ్యాఖ్య**

**బెంగళూరు,మే18(పీపుల్స్ మోటివేషన్):**

మనవడు, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వీడియోల వ్యవహారంలో జేడీఎస్ అధినేత దేవెగౌడ మొదటిసారి స్పందించారు. ఈ కేసు నుంచి ఎవరూ తప్పించుకోకూడదన్నారు. ఇందులో చాలా మందికి ప్రమేయం ఉందని, వారిని కూడా వదిలిపెట్టకూడదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు జాతీయ మీడియాతో మాట్లాడారు. 'ప్రజ్వల్ ప్రస్తుతం దేశంలో లేడు. చట్టప్రకారం చర్యలు ఉండాలని ఇప్పటికే హెచ్‌డీ కుమారస్వామి చెప్పాడు. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల పేర్లు చెప్పను కానీ.. వారిపై కూడా చర్యలు ఉండాలని దేవెగౌడ అన్నారు. ఇదిలా ఉంటే.. ప్రజ్వల్‌తో తనకు ఎలాంటి కాంటాక్ట్ లేదని కుమారస్వామి చెప్పారు. కర్ణాటకలో ఉన్న సమయంలో కూడా టచ్‌లో లేనన్నారు. అతడి వెంట పరిగెత్తాలా ఏంటని ప్రశ్నించారు. మరోపక్క, కిడ్నాప్ కేసుకు సంబంధించి కర్ణాటక మాజీ మంత్రి, ప్రజ్వల్ తండ్రి హెచ్‌డీ రేవణ్ణకు ఇటీవల బెయిల్ వచ్చింది. తనయుడి లైంగిక దౌర్జన్యం ఆరోపణలకు సంబంధించి బాధిత మహిళను అపహరించిన కేసులో మే 4న ఆయన్ను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. అరెస్టు సమయంలో ఆయన అధికారులకు సహకరించలేదు. తన తండ్రి, మాజీ ప్రధాని దేవెగౌడ నివాసంలో ఉన్న ఆయనను అరెస్టు చేసేందుకు అధికారులు రాగా.. సాయంత్రం 5.17 గంటల నుంచి 6.50 గంటల వరకు సరైన సమయం కాదని, ఇంట్లో తలుపు వేసుకుని కూర్చున్నారు. సాయంత్రం 6.50 తర్వాత ఆయనే తలుపు తీసి, సిట్ అధికారుల ముందు లొంగిపోవడం గమనార్హం. ఇక, ప్రజ్వల్‌ను స్వదేశానికి తీసుకువచ్చే ప్రయత్నాలు మాత్రం ఫలించలేదు.

## టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

- అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు
- 90.18శాతం బాలికల ఉత్తీర్ణత
- ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు,
- 75.85శాతం బాలికల ఉత్తీర్ణత
- ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఎపి విద్యార్థులు

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తిర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విబాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య - శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష - కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి - విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

## ఎపిలో రాక్షసరాజ్యం అంతం

**భారీ పోలింగ్ ద్వారా ప్రజాతీర్పు**

**టీడీపీ అభ్యర్థి సీఎం రమేష్**

**తిరుమల,మే18(పీపుల్స్ మోటివేషన్):**

తిరుమల శ్రీవారి దయ వల్ల ఏపీలో రాక్షస రాజ్యం పోయి రామ రాజ్యం రానున్నదని అనకాపల్లి టీడీపీ అభ్యర్థి సీఎం రమేష్ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలకు ముందే ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గ పాలన పోయి.. రాష్ట్రానికి మేలు జరిగే విధంగా ఏపీలో భారీగా పోలింగ్ జరిగిందన్నారు. చాలా కాలం తరువాత పోలీసులు వారు సక్రమంగా విధులు వారు నిర్వర్తించారన్నారు. కొంత మంది పోలీసుల్లో ఇంకా మార్పు రావాల్సి ఉందని సీఎం రమేష్ తెలిపారు. పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తిస్తే వైసీపీ వాళ్ళ గుండెల్లో రైలు పరిగెడుతాయని పేర్కొన్నారు. ఏపీలో పోలీసుల రాజ్యం పోయి ప్రజల రాజ్యం వచ్చిందన్నారు. కేడర్‌ని ఉత్సాహ పరచ్చేందుకే జగన్ ఐప్యాక్.. బ్లూ ప్యాక్ అంటూ మభ్యపెడుతున్నాడన్నారని సీఎం రమేష్ పేర్కొన్నారు. ఇక ఇవాళ తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఎంపీ సంతోష్ కుమార్, ఇన్ఫోసిస్ అధినేత సుధా నారాయణమూర్తి, చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ తదితరులున్నారు.

## సుచిత్ర పరిధిలో భూ వివాదం

- మంత్రి మరో 15మంది మధ్య తగవు
- భూమి తమదంటే తమదని వాదులాట
- కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది
- ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అనుచరుల యత్నం
- ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మేడ్చల్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని.. దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

## ఆస్తికోసం దారుణం

- తల్లీ కూతుళ్లను హత్య చేసిన దుండగుడు

**ఖమ్మం,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60)ను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ (10), ఝాన్సీలను చంపి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొలం తన పేరుపై రాయాలని కొన్నేళ్లుగా తల్లిని వెంకటేశ్వర్లు వేధిస్తున్నట్లు సమాచారం. వెంకటేశ్వర్లు ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ.. రెండేళ్ల క్రితం భార్యను హతమార్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

## నగరంలో మరో రియల్టర్ మోసం

- ప్రీలాంచ్ పేరుతో 60 కోట్లు దండుకున్న బిల్డర్
- ప్రజల ఫిర్యాదుతో పలువురి అరెస్ట్

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

మరో రియల్ మోసం బయటకు వచ్చింది. ఇప్పటికే రియల్‌ర్ల మోసాల కారణంగా చిక్కులు వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో మరో ప్రీ- లాంచ్ ఆఫర్ మోసం బయటపడింది. భారతీ లేక్‌వ్యూ పేరుతో తక్కువ ధరకే ప్లాట్స్ అంటూ నమ్మించి కోట్లు దండుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కొంపల్లిలో భారతీ లేక్‌వ్యూ ప్రీ-లాంచ్ పేరుతో భారతీ బిల్డర్స్ చైర్మన్ దూపాటి నాగరాజు ఆఫర్ ప్రకటించారు. అతి తక్కువ ధరకు ప్లాట్స్ అంటూ 350 మంది నుంచి భారీగా వసూళ్లు చేశాడు. దాదాపు రూ. 60 కోట్ల వరకు జనం నుంచి వసూళ్లు చేశాడు నాగరాజు. అయితే డబ్బులు వసూలు చేసి నిర్మాణం చేపట్టలేదు . దీంతో భారతీ బిల్డర్స్‌పై సైబరాబాద్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సైబరాబాద్ ఎకనమిక్స్ అఫెన్స్ వింగ్ పోలీసులు నాగరాజుతో పాటు భారతీ బిల్డర్ ఎండీ శివరామకృష్ణ, సీఈఓ నరసింహరావులను అరెస్ట్ చేశారు.

## ఎపిలో వైకాపా ఓటమి ఖాయం

**టిడిపి గెలిస్తే అది వైసిపి వ్యతిరేక ఓటు ఫలితమే**

**దేశంలోనూ ఇండియా కూటమిదే అధికారం: రామకృష్ణ**

**రాజమండ్రి,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో అందరికీ తెలిసిందే అని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ.. వ్యాఖ్యానించారు. తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారతాయని ఇండియా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసంగా చెప్పుకొచ్చారు.. అయితే, టీడీపీకి అధికారం వస్తే అది బీజేపీతో పొత్తు వల్ల కాదు.. కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓటుతోనే తెలుగుదేశం పార్టీకి అధికారం రావొచ్చని వ్యాఖ్యానించారు. మరోవైపు.. పోలీస్ అధికారుల బదిలీ, సస్పెన్షన్లపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.. పోలీస్ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్న ఆయన.. సిట్ విచారణ సమగ్రంగా జరగాలన్నారు. మరోవైపు.. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్య రామమందిరం కూల్చి చేస్తారనేది అవాస్తవం అని క్లారిటీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని జోస్యం చెప్పిన ఆయన.. ఏపీలో కూటమి గెలుపు ఖాయం అన్నారు. ఈ నెల 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ జరగగా.. వచ్చే నెల ఫలితాలు వెల్లడికానున్న విషయం విదితమే. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపుపై ఎవరి లెక్కలు వాళ్లకు ఉన్నాయి.. అంతా గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూనే ఉన్నారు.

## ఇంటినుంచే ఓటు వేసిన మాజీ ప్రధాని మన్మోహన్

**జాబితాలో మురళీమనోహర్ జోషి, హమీద్ అన్సారీ**

**న్యూఢిల్లీ,మే18(పీపుల్స్ మోటివేషన్):**

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఢిల్లీలో ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల కోసం ఇంటి నుంచి ఓటు వేశారు. ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పించింది. ఈ క్రమంలోనే వాళ్లు ఇంటి నుంచి ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నాలుగు దశల పోలింగ్ పూర్తి కాగా.. మిగిలిన మూడు దశల ఓటింగ్‌కు సంబంధించిన ప్రచారం జోరుగా సాగుతోంది. మే 25న ఢిల్లీలో ఆరో దశ పోలింగ్ జరగనుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఢిల్లీలోని ఎన్నికల సంఘం 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసే విధానాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా.. మే 17న మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆయన భార్య గురుశరణ్ కౌర్ న్యూఢిల్లీ లోక్‌సభ స్థానానికి తమ ఇంటి నుంచే ఓటు వేశారు.

## ఎన్నికల హింసపై సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ దర్యాప్తు

**డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో భేటీ**

**అమరావతి,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఎన్నికలకు ముందు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. హింసాత్మక ఘటనలపై సిట్ విచారణ జరుపుతోంది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ భేటీ అయ్యారు. సుమారు 30 నిమిషాల పాటు సమావేశం జరిగింది. ఇప్పటికే పోలింగ్ అనంతరం హింస జరిగిన ప్రాంతాలకు సిట్ టీమ్స్ వెళ్లినట్టు డీజీపీకి సిట్ సారథి వినీత్ తెలిపారు. ఇప్పటి వరకు అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను సిట్ ముందు పరిశీలించనుంది. ఎఫ్ఐఆర్‌లలో ఉన్న సెక్షన్లు సరిపోతాయా, లేకా సెక్షన్లు మార్చాలా అని సిట్ నిర్ణయం తీసుకోనుంది.ప్పటి వరకు కేసులు పెట్టక పోతే కొత్తగా కేసులు నమోదు చేయించనుంది సిట్ బృందం. కేసులు నమోదు చేసిన తర్వాత దర్యాప్తు పురోగతి పరిశీలించి అరెస్టులపై ఆరా తీయనుంది. ఎప్పటికప్పుడు సిట్ పనితీరు డీజీపీకి అందించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం నివేదికను ఎన్నికల సంఘానికి సిట్ అందజేయనుంది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# రామమందిరం పేరుతో మోడీ రాజకీయం

- బుల్‌డోజర్లతో కూలుస్తారంటూ మత విద్వేషాలు
- రామాలయానికి పునాది పడ్డదే రాజీవ్ హయాంలో
- కాంగ్రెస్ అప్పుడే అధికారంలోకి వచ్చివుంటే నిర్మాణం జరిగేది
- బిజెపి లాగా కాంగ్రెస్ రాజకీయాలకు రాముడిని వాడుకోలే
- మోడీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారంటూ ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ మత విశ్వాసాలను రెచ్చగొట్టుతున్నాడని.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రామాలయం దేవాలయ గేట్స్ తెరిచింది దివంగత ప్రధాని రాజీవ్ గాంధీయే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవించి హిందువుల మనోభావాలు గౌరవించే విధంగా రామ్ లల్లా గేట్స్ తెరిచింది రాజీవ్ గాంధీయేనని జీవన్ రెడ్డి వెల్లడించారు. దేవాలయ గేట్స్ తెరిచినప్పుడు మోదీ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.1989లో శిలన్యాస్ చేశారు.. అప్పుడు ప్రధాని రాజీవ్ గాంధీ. గుడి శంకుస్థాపనకి అనుమతి ఇచ్చింది రాజీవ్ గాంధీ. 1989లో రాజీవ్ గాంధీ అధికారం లోకి వస్తే అప్పుడే రామాలయం పూర్తి అయ్యేదని అన్నారు. ఫైజాబాద్ కోర్ట్ తీర్పు ను గౌరవించి 1989 లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. అయోధ్య రామ్ లాల్లో గేట్లు తెరిచాడన్నారు. రామ మందిరం అంకురార్పణ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని కీలక వ్యాఖ్యలు చేశారు. లేదంటే 20 ఏండ్ల ముందు నిర్మాణం పూర్తి అయ్యేదన్నారు. అప్పుడు మోడీ ఎక్కడ ఉన్నాడన్నారు. వాస్తవాలను కప్పి పుచ్చడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. మత సామరస్యానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అన్నారు. శ్రీ రాముణ్ణి రాజీవ్ గాంధీ ఆదర్శంగా తీసుకున్నాడని తెలిపారు. న్యాయ స్థానం తీర్పును ఎవరైనా గౌరవించాలన్నారు. బీజేపీ న్యాయ స్థానం ఆసరాగా తీసుకుని నిర్మాణం చేసిందన్నారు.బీజేపీ ఎన్నికల కోసం గుడిని వాడుకోవడం వల్లనే వివాదం జరిగిందన్నారు.. దేశంలో మత విశ్వాసాలు రెచ్చగొట్టడంతో ఈ అంశం తీవ్రం అయ్యింది. దేశంలో ధార్మిక చింతనను పెంపొందించింది రాజీవ్ గాంధీ. ఆయన ప్రధానిగా ఉన్నపుడు దూరదర్శన్‌లో రామాయణ, మహా భారతాలు ప్రసారమయ్యాయి. ఆదర్శ దేవుడిగా.. పాలనలో ప్రజాభిప్రాయాన్ని విలువని ఇచ్చింది శ్రీరాముడు. దూరదర్శన్‌లో ఎవరి ఆలోచన విధానానికి అనుగుణంగా టెలికాస్ట్ అయ్యాయి? హిందువుల మనోభావాలు గౌరవించేది గాంధీ కుటుంబం. సెక్యులరిజం అంటే అందరి భావలను గౌరవించడమే' అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మోడీ ప్రధాని హోదాలో ఉండి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. స్వార్ధ రాజకీయాల కోసం మీరు దేశాన్ని ఎటు వైపు తీసుకపోవాలని అనుకుంటున్నారని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆర్టీసీ బస్ లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మోడీ తప్పు పడుతున్నారన్నారు. మహిళల పట్ల మోడీకి ఉన్న వివక్షత అర్ధమౌతుందన్నారు. మోడీ ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాడని అన్నారు. దేశంలో బుల్ డోజర్ కల్చర్ ను తెచ్చింది బీజేపీ పార్టీ, కాంగ్రెస్ కాదన్నారు.

## చినుకు పడితే రంగురాళ్ల వేట

**కర్నూలు,మే18(పీపుల్స్ మోటివేషన్):**

చినుకు పడిందంటే రైతులకే కాదు.. మరికొందరికి కూడా ఆనందమే. అక్కడి ప్రజలు వరుణుడి కరుణ కోసం రైతుల కంటే ఎక్కువగా ఎదురు చూస్తూ ఉంటారు. వరుణుడి రాక తమ జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందని ఆశగా ఆకాశం వంక ఎదురు చూస్తూ ఉంటారు. చినుకు పడితే ఇక వారంతా రంగురాళ్ల వేటలో పడతారు. కర్నూలు జిల్లాతో పాటు దాని పరిసర ప్రాంత ప్రజలు. వారికి ఏమవసరం అంటే.. వజ్రాల దొరుకుతాయని ఓ నమ్మకం. గతంలోనూ ఇలా దొరికిన సందర్భాలు కోకొల్లలు. రెండు రోజులుగా తొలకరి జల్లులు కురవడంతో ఇక్కడి ప్రజలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. వెంటనే కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరికి వెళ్లి వజ్రాల అన్వేషణను ప్రారంభించారు.

## మేడిగడ్డ రిపేర్లలో ఆలస్యంగా నిర్ణయం

- వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృధా

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్ణయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్‌ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్‌ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు.బరాజ్‌లోని బ్లాక్-7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సూచించింది. అందుకు సంబంధించిన పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్‌శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తి పెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్‌అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ పైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.

## సిఎం రేవంత్‌తో సినీ దర్శకుల భేటీ

**డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌కు ఆహ్వానం**

**బృందంతో కలసిని వారిలో రామ్‌గోపాల్ వర్మ**

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించబోతోంది. ఈ వేడుక రావాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, వైస్ ప్రెసిడెంట్ వశిష్ట, దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తానని చెప్పినట్లు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డికి మంచి విజన్ ఉందని, ప్రపంచ సినిమాకు టాలీవుడ్ హబ్‌గా మారేలా చేద్దామని సీఎం చెప్పినట్లు టీఎఫ్‌డీఏ అధ్యక్షుడు వీరశంకర్ తెలిపారు. వీర శంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారిని నేను, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, వశిష్ట కలిశాం. ఐదు నిమిషాలు మాట్లాడాలని కోరితే.. సుమారు గంట సేపు మాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీ గురించి సీఎం మాట్లాడటం చాలా సంతోషంగా అనిపించింది. చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించి సీఎం గారి విజన్‌కు ఆశ్చర్యం వేసింది. ప్రపంచ సినిమా హబ్‌గా టాలీవుడ్ మారాలని, ఆ దిశగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. వరల్డ్ క్లాస్ ఫిలిం ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించాం. డైరెక్టర్స్ డేను ప్రపంచమంతా గుర్తుపెట్టుకునేలా ఈ ఈవెంట్ చేస్తున్నాం. సీఎం తప్పకుండా వస్తామని మాటిచ్చారు' అని చెప్పారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌ను దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా కలిశారు.

## అకాల వర్షాలతో.. చల్లబడ్డ వాతావరణం

- సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం

**హైదరాబాద్/విజయవాడ,మే18(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. రాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చిమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## ఆప్ ఎంపి స్వాతిమాలివాల్ కేసు

**కేజ్రీవాల్ పిఎస్ బిభవ్ కుమార్ అరెస్ట్**

**న్యూఢిల్లీ,మే18(పీపుల్స్ మోటివేషన్):**

ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకున్నారు. తనపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడి చేశారని స్వాతి మాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసులో ఢిల్లీ పోలీసులు బిభవ్ కుమార్‌ను శనివారం అరెస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై బెయిల్ మీద బయటకు వచ్చిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కలిసేందుకు స్వాతి మాలివాల్ ఇంటికెళ్లారు. ఆ సమయంలో కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై దాడి చేశాడని ఆరోపణలు చేశారు. కుర్చీలో కూర్చొన్న తనపై బిభవ్ కుమార్ విచక్షణరహితంగా దాడి చేశారని, కాలితో తన్నారని ఆరోపించారు. ఆ తర్వాత బిభవ్ కుమార్‌పై పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. ఆ కేసు ఆధారంగా బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. స్వాతి మాలివాల్ ఘటన ఆప్, బీజేపీ మధ్య మాటల యుద్దానికి దారితీసింది. స్వాతి చేత బీజేపీ మాట్లాడిస్తోందని ఆప్ ఆరోపించింది. ఆప్ నేతల ఆరోపణలను బీజేపీ నేతలు ఖండించారు. ఆ రోజు ఏం జరిగిందో తెలియజేసేందుకు ఓ వీడియో విడుదల చేసింది. కేజ్రీవాల్ ఇంటి బయట రికార్డయిన ఓ వీడియోను రిలీజ్ చేసింది. ఆ వీడియోలో కేజ్రీవాల్ నివాసం నుంచి బయటకు వస్తోన్న స్వాతి మాలివాల్ స్పష్టంగా కనిపించారు. బయటకు వచ్చే సమయంలో మహిళ సెక్యూరిటీ సిబ్బంది ఆమె చేయి పట్టుకొని కనిపించారు. మెయిన్ రోడ్డు మీదకు వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. తర్వాత కూడా ఓ పోలీస్ అధికారి రాగా.. అతనితో స్వాతి మాలివాల్ మాట్లాడారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

- కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు
- మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ

**హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):**

అకాల వర్షాల కారణంగా తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారు,. కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం. పడివుండడంతో వర్షాలకు తడిసి ముద్దయ్యింది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమ్యిందని అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ..తాజాగా పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ రాజీనామా డిమాండ్ తెరపైకి వచ్చింది. రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోళ్లో మంత్రిఒ ఉత్తమ్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోయారని బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర రెడ్డి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీయకపోగా... అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రి పట్టించరుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలోనే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతున్నది. కొనుగోళ్లు మందకొడిగా సాగకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ, అధికారులను ముందుకు నడిపిస్తూ, కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాల్సిన మంత్రి ఇప్పటివరకు ఒక్క సమీక్ష పెట్టిన దాఖలా లేకపోవడం గమనార్హం. సివిల్ సప్ల య్ కార్పొరేషన్ అప్పులపై గతంలో హడావుడిగా సమీక్షలు పెట్టిన మంత్రి కొనుగోళ్లు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఆ దిశగా చూసింది లేదు. వ్యవసాయశాఖ మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నా, సీఎం సైతం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో చర్చిస్తున్నా కూడా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం ధాన్యం కొనుగోళ్ల ఊసెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మంత్రి ఉన్నారా? లేరా? అన్న సందేహాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి పోయింది. కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతుల కళ్లల్లో ఏమీ చేయలేని దైన్యం కనిపిస్తున్నది. బోనస్ సంగతేమో కానీ ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సకాలంలో కొనడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు, రవాణా ఇలా అడుగడుగునా ప్రభుత్వ నిర్ల క్ష్యం స్పష్టంగా కనబడుతున్నది. ధాన్యం కొ నుగోళ్ల ప్రక్రియ రోజుల తరబడి కొనసాగుతుండటంతో రైతన్నలు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. అనేక చోట్ల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం తడిసిముద్దయితున్నది. ధాన్యాన్ని ఆరబెట్టడం, మళ్లీ తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 75.40 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం సేకరణ కోసం ఆర్భాటంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 7,151 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసింది. నెలన్నర గడుస్తున్నప్పటికీ కేంద్రాల్లో 2,241 చోట్ల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియనే ప్రారంభం కాలేదని తెలుస్తున్నది. ఇప్పటివరకు 27 లక్షల టన్నులు మా త్రమే.. అంటే దాదాపు సగానికి తక్కువనే కొనుగోలు చేశారని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి.

## కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్

**బిజెపి ఎంపి అభ్యర్థి తమిళసై విమర్శలు**

**చెన్నై,మే18(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో దశాబ్దాలుటా డీఎంకేకు వంతపాడుతుంటే కాంగ్రెస్ ఎలా అభివృద్ధి చెందగలదని, తెలంగాణా మాజీ గవర్నర్, సౌత్ చెన్నై లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రశ్నించారు. ఏ పార్టీ అయినా స్వశక్తితో ఎదగాలని, ఇతర పార్టీల దయాదాక్షిణ్యాల పై ఎదగకూడదని హితవు పలికారు. శనివారం ఆమె వేలూరు జిల్లా స్వర్ణాలయ సందర్శనకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కావేరి డెల్టా జిల్లాలకు 2.5 టీఎంసీల కావేరి జలాలు విడుదల చేయాలని కావేరి నిర్వాహక మండలి కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలిచ్చినా ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇండియా కూటమిలోనే డీఎంకే, కాంగ్రెస్ పార్టీలున్నాయని, అలాంటప్పుడు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి స్టాలిన్ కావేరి జలాల కోసం ఎందుకు ఒత్తిడి చేయలేకపోతున్నారో తనకు అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యాపారాలు జోరుగా జరుగుతున్నా డీఎంకే ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆమె ఆరోపించారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । మే । 19 । 2024



# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

- సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- వరద నీటితో పొంగిపొర్లుతున్న నాలాలు
- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరువాన
- బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్
- వాతావరణశాఖ వెల్లడి
- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన
- అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం
- సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం

హైదరాబాద్,మే18(పీపుల్స్ మోటివేషన్):



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. మధ్యాహ్నం నుంచి కూడా వాతావరణం చల్లబడి ఉండగా, సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో నగరం తడిసిముద్దయ్యింది. భారీ వర్షం కురవడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తిగా జలమయమయ్యాయి. నాలాలు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపైకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. పలు చోట్లా వాహనాలు నీటమునిగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సంబంధింత విభాగాల సిబ్బంది రంగంలోకి దిగి పరిస్థితులు చక్కబెడుతున్నాయి. కాగా, నగరంలోని వనస్థలిపురం, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, నాంపల్లి, ఉప్పల్, ఖైరతాదాబాద్, ఓల్డ్ సిటీ, పంజాగుట్టా, మెహిదీపట్నం, మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తోపాటు తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పలు చోట్లా భారీ వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి వచ్చి చేరింది. దీంతో ట్రాఫిక్ భారీగా జామ్ అయ్యింది. రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. ఇటు లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తి గా జలమయమయ్యాయి. నాలాలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్లా చెట్లు విరిగిపడి రోడ్లపై పడినట్లు తెలుస్తోంది. పలు చోట్లా రోడ్లు వరద నీటితో చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. ఇంకొన్ని చోట్లా వాహనాలు నీటమునిగాయి. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షం కురిసినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్లా భారీ వర్షం కురిసినట్లు సమాచారం అందుతోంది. వర్షం భారీగా పడడంతో పలువురు రైతులు పంటనష్టపోయినట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్రంలో వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ సూచించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కు దగ్గరగా ఉన్న వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి తోపాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి వర్షాలు కురుస్తాయని, నాలుగు ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొన్న విషయం విధితమే. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది, అది మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నేపథ్యంలోనే ఈనెల 23 వరకు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఏపీలోని పలు జిల్లాల్లో, అదేవిదంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పిడుగులు పడే అవకాశముందని కూడా పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్రవారం కూడా హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో పిడుగుపాటుకు గురై రాష్ట్రంలో పలువురు వ్యక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాఅలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ఉరాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చిమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమీటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# పార్టీ ఎంపీపై దాడి జరిగితే కేజ్రీవాల్ స్పందించకపోవడమా?

- ముఖ్యమంత్రి స్పందించకపోవడం షాక్‌కు గురిచేసింది
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్
- సీఎం ఇంట్లో ఎంపీలకు రక్షణ కరువు
- మరీ సామాన్యుల పరిస్థితి ఊహించలేం: ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ,మే18(పీపుల్స్ మోటివేషన్):

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీ ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతీమాలీవాల్ పై దాడి ఘటన విషయమై ఆమె స్పందించారు. ఈ విషయమై కేజ్రీవాల్ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. కేజ్రీవాల్ నివాసంలో పార్టీ ఎంపీపై దాడి జరిగితే వెంటనే స్పందించాల్సిన ముఖ్యమంత్రి ఇంతవరకు స్పందించకపోవడం తనను షాక్ కు గురిచేస్తోందని ఆమె అన్నారు. మహిళా కమిషన్ కు చైర్ పర్సన్ గా పనిచేసిన ఆమెకు అలాంటి పరిస్థితి ఎదురవడం దారుణమన్నారు. ఆ ఘటనపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అయితే, యూపీ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నట్లు తనకు తెలిసిందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా సదరు ఎంపీ ఫిర్యాదు చేయడానికి రోజుల సమయం పట్టిందంటే ఆమెపై ఒత్తడి ఉందని తనకు అనిపిస్తున్నదని ఆమె అన్నారు. అదేవిధంగా ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ నాయకురాలు షాజియా ఇల్మి కూడా స్పందించారు. స్వాతి మాలీవాల్ పై దాడి నేపథ్యంలో స్పందిస్తూ పలు ఆరోపణలు చేశారు. ఆ పార్టీలో కొట్టడం సర్వసాధారణమని, అయితే, తనకు కూడా గతంలో అలాంటి అనుభవాలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. ‘ స్వాతిపై దాడి జరిగింది. ఆ పార్టీలో కొట్టడం మామూలే. యోగేంద్ర యాదవ్, ప్రశాంత్ కుమార్ లాంటివాళ్లను బౌన్సర్లతో గెంటేశారు. అయితే, ఈసారి హద్దులు దాటారు. పీఏతో ఓ మహిళను కొట్టించడం సబబేనా? ఇంత జరిగినంకా కేజ్రీవాల్ సీఎంగా కొనసాగడం సరికాదు. వెంటనే ఆయన క్షమాపలు చెబుతూ ఆ పదవికి రాజీనామా చేయాలి’ అంటూ షాజియా ఇల్మి డిమాండ్ చేశారు. అయితే, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మాలీవాల్ పై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నటువంటి బిభవ్ కుమార్ విచారణకు గైర్హాజరు కావడంతో ఆయనకు నోటీసులిచ్చేందుకు ఎన్ సీడబ్ల్యూ బృందం పోలీసులతో కలిసి బిభవ్ కుమార్ ఇంటికి వెళ్లినట్లు కమిషన్ చైర్ పర్సన్ వెల్లడించారు. అయితే, ఆ ఇంట్లోని వ్యక్తులెవరూ కూడా ఆ నోటీసులను తీసుకునేందుకు నిరాకరించారని, దీంతో ఆ ఇంటి ద్వారానికి నోటీసులు అతికించారని పేర్కొన్నారు. అయితే, విచారణ శనివారం చేపడతామని ఆమె పేర్కొన్న విషయం తెలిసిందే. కాగా, మాలీవాల్ పై దాడి కేసు విషయమై ఢిల్లీ పోలీసులు ఘటన చోటు చేసుకున్న సీఎం కేజ్రీవాల్ ఇంటికి శుక్రవారం సాయంత్రం వెళ్లారు. అనంతరం ఇంట్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను సేకరించారు. పలువురు భద్రతా సిబ్బంది వాంగ్మూలాలను రికార్డు చేసుకున్నారు. పోలీసులు వారి వెంట ఎంపీ స్వాతి మాలీవాల్ ను కూడా తీసుకెళ్లారు.దాటి ఘటనకు సంబంధించి పున:సృష్టి చేసేందుకు పోలీసులు తమ వెంట మాలీవాల్ ను కేజ్రీవాల్ ఇంటికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఆధారాలు సేకరించేందుకు ఫోరెన్సిక్ సిబ్బందిని కూడా తీసుకెళ్లారు. మరోవైపు ఇంకో పోలీస్ బృందం బిభవ్ కుమార్ విచారించేందుకు అతని ఇంటికి కూడా వెళ్లిందని ఓ అధికారి పేర్కొన్న విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి ఇంటిలో దాడి కేసు దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కొట్టారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్ ఇటీవల ఆరోపించారు. కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్‌ను ఇప్పటికే ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా ఖండించారు. అదే సమయంలో, అతను భారతదేశ కూటమిపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రతిపక్షాల కూటమి ఇప్పటికీ ప్రధాని అభ్యర్థిని ఎందుకు ముందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. శనివారం పాట్నాలో నిర్వహించిన మీడియా సమావేశంలో స్వాతి మలివాల్ గురించి ప్రహ్లాద్ జోషిని అడిగినప్పుడు, ‘ఈ సంఘటన అత్యంత ఖండించదగినది. ప్రతిపక్ష పార్టీల రాజ్యసభ ఎంపీల పరిస్థితి ఏమవుతుందో ఊహించలేమన్నారు. అది కూడా ముఖ్యమంత్రి ఇంట్లో.’ ఇలాంటి హేయమైన చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు ప్రహ్లాద్ జోషి. ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ రెండు రోజుల క్రితం ఢిల్లీ పోలీసులకు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. మే 13న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంట్లో బిభవ్ కుమార్ తనను కొట్టాడని ఆరోపించారు. నేలపై కొట్టడం, విసిరేయడం, ఛాతీ, పొట్టపై తన్నడం వంటి ఘటనలు కూడా జరిగాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ ఇంట్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు సేకరించారు. బిభవ్ కుమార్ కూడా స్వాతి మలివాల్‌పై కౌంటర్ ఫిర్యాదు చేశారు. స్వాతి మలివాల్ అనుమతి లేకుండా కేజ్రీవాల్ ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించారని ఆయన ఆరోపించారు. ఇదిలావుంటే, స్వాతి మలివాల్‌పై దాడి చేసిన కేసులో అరెస్టయిన బిభవ్ కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిభవ్ కుమార్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు చెప్పారు. సాయంత్రం 4:15 గంటలకు అరెస్టు చేశారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని, అందువల్ల దానిని వినడానికి ఎటువంటి సమర్థన లేదని కోర్టు పేర్కొంది.

# కిర్గిస్థాన్‌లో చేజారిపోతోన్న పరిస్థితి

- భారతీయ విద్యార్థులే లక్ష్యంగా అల్లరి మూకల దాడులు
- అల్లర్లలో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు!
- కాపాడాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకోలు

బిష్కెక్,మే18(పీపుల్స్ మోటివేషన్):

కిర్గిస్థాన్‌లో పరిస్థితి చేజారిపోతోంది. విదేశీ విద్యార్థులు ముఖ్యంగా భారతీయ విద్యార్థులే లక్ష్యంగా అల్లరి మూకలు దాడులకు పాల్పడుతున్నాయి. కిర్గిస్థాన్‌లో మెడిసిన్ చదవడానికి వెళ్లిన తెలుగు విద్యార్థులు కూడా ప్రాణభయంతో వణికిపోతున్నారు. తమను కాపాడాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన విద్యార్థులపై దాడులకు చేస్తున్నారు. ఈ హింసాత్మక సంఘటనల్లో ఇప్పటికే ముగ్గురు పాకిస్తానీ విద్యార్థులు మరణించినట్లు నివేదికలు ఉన్నాయి. భారత్, పాకిస్తాన్ దేశాలు తమ పౌరులను ఇళ్లకే పరిమితం కావాలని సలహాలు జారీ చేసింది. స్థానిక నివేదికల ప్రకారం.. పాకిస్తానీ, ఈజిప్ట విద్యార్థులతో స్థానికులకు హాస్టల్‌లో గొడవ జరిగిందని ఇదే హింసకు కారణమైందని తెలుస్తోంది. కాగా, ఈ గొడవలకు సంబంధించి ముగ్గురు విదేశీయులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది, విద్యార్థులు ప్రస్తుతానికి ఇంట్లోనే ఉండాలని సూచించారు’ అని భారత కాన్సులేట్ ట్వీట్ చేసింది.కాగా, శుక్రవారం రాత్రి నుంచి ఘర్షణలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. వైరల్ వీడియోలో, ముగ్గురు విద్యార్థులు బాధాకరమైన పరిస్థితిని వివరిస్తున్నారు. స్థానికులు, ఈజిప్ట విద్యార్థుల మధ్య గొడవ తర్వాత గుంపులుగా అంతర్జాతీయ విద్యార్థులపై దాడి చేయడం ప్రారంభించాయని విద్యార్థి ఒకరు చెప్పారు. ఆరుగురు విద్యార్థులు తమ జాతీయతను పేర్కొనకపోయినప్పటికీ దాడికి తెగబడ్డారని తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థులకు పోలీసులు సహాయం చేయడం లేదని పేర్కొంటున్నారు. మరోవైపు పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసులు ఆందోళనకారులతో చర్చలు జరిపారని కిర్గిజ్‌స్థాన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలావుంటే, తణుకు ఉండ్రాజవరంకు చెందిన సజ్జా శ్రీకాంత్ కిర్గిస్థాన్‌లో లో ఎంబీబీఎస్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. అక్కడ చిక్కుకున్న వారిలో మంచిర్యాలకు చెందిన నిఖిత, కాకినాడకు చెందిన దయ, రాజమండ్రికి చెందిన పలువురు వైద్య విద్యార్థులు ఉన్నారు. దీంతో వాళ్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తమ పిల్లలను ఎలాగైనా సురక్షితంగా కాపాడాలని వేడుకుంటున్నారు.

# ఐదో దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం

- 20న జరగనున్న ఐదో దశ పోలింగ్

న్యూఢిల్లీ,మే18(పీపుల్స్ మోటివేషన్):

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా 5వ విడత ఎన్నికలకు ఈ సాయంత్రం ప్రచారం ముగిసింది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. ఈ దశలో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మే 20న జరగనున్న ఐదో దశలో బీహార్‌లో 5, జార?ండ్‌లో 3, మహారాష్ట్రలో 13, ఒడిశాలో 5, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమ బెంగాల్‌లో 7, జమ్మూ %ు% కాశ్మీర్, లడఖ్‌లో ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనుంది. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ, ల,క్నో కైసర్‌గంజ్‌బీ బీహార్‌లోని హాజీపూర్, సరన్‌బీ మహారాష్ట్రలోని ముంబై నార్త్, ముంబై నార్త్-వెస్ట్, ముంబై నార్త్-ఈస్ట్, ముంబై నార్త్-సెంట్రల్, ముంబై సౌత్, ముంబై సౌత్-సెంట్రల్, కళ్యాణ్ నియోజకవర్గాలకు ఈ దశలో పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాయ్ బరేలి బరిలో నిలవగా, అమేథీ బరిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ బీజేపీ నుంచి రెండో సారి గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ లక్నో బరిలో నిలిచారు. చిరాగ్ పాశ్వాన్ బీహార్‌లోని హాజీపూర్ బరిలో ఉన్నారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ముంబై నార్త్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ లోని బారాముల్లా స్థానంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్నారు.

# ఆఫ్ఘనిస్థాన్ ను ముంచెత్తిన వర్షాలు

- 50 మంది మృతి, అనేక మంది గల్లంతు

సెంట్రల్ ఘోర్ ప్రావిన్స్,మే18(పీపుల్స్ మోటివేషన్):

ఆఫ్ఘనిస్థాన్ ను భారీ వర్షాలు ముంచెత్తాయి. సెంట్రల్ ఆఫ్ఘనిస్థాన్ లో భారీ వర్షాలు, వరదల కారణంగా సుమారు 50 మంది మృతి చెందారు. అనేక మంది గల్లంతైనట్లు అధికారులు ప్రకటించారు. శుక్రవారం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సెంట్రల్ ఘోర్ ప్రావిన్స్ ప్రాంతంలో రోడ్లు తెగిపోయాయని అంతే కాకుండా 200కు పైగా ఇళ్లు నేలమట్టం అయ్యాయని అధికారులు వెల్లడించారు. ఫిరోజ్ లో 200 ఇళ్లు పూర్తిగా ధ్వసం అయ్యాయి. అంతే కాకుండా 4 వేల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గత వారం ఆఫ్ఘన్ లో కురిసిన వర్షాలకు 315 మంది చనిపోయారు. బుధవారం ఘోర్ ప్రావిన్స్ లోని నదిలో పడిపోయిన వ్యక్తుల మృతదేహాలను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తుండగా వైమానిక దళం హెలికాప్టర్ సాంకేతిక లోపంతో కూలిపోగా ఒకరు మృతి చెందారు. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తర ఆఫ్ఘనిస్థాన్ లో వేలాది ఇళ్లు దెబ్బతినడంతో పాటు అనేక పశువులు కూడా నీటిలో కొట్టుకుపోయాయని అక్కడి అధికారులు తెలిపారు. వరద నీరు పోటెత్తడంతో అనేక ప్రాంతాలు బురదతో నిండిపోయాయి. వరదల వల్ల నష్టపోయిన వారికి సహాయాన్ని అందించాలని ఐక్యరాజ్య సమితి, మానవతా ఏజెన్సీలు, ప్రయివేటు వ్యాపారులను ఆ దేశ ఆర్థిక మంత్రి కోరారు. భారీ వరదలతో నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని అభ్యర్థించారు.


తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సూర్యకు జోడీగా బుట్టబొమ్మ




సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా జూన్ తొలి వారం నుంచి అండమాన్ దీవుల్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్ర బృందం. ఇందులో భాగంగా సూర్యకు జోడీగా పూజా హెగ్డేను ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయంపై ఆమెతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. తొలి షెడ్యూల్ దాదాపు 40రోజులకు పైగా సాగనున్నట్లు తెలుస్తోంది. దీంట్లో మలయాళ నటుడు జోజు జార్జ్ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# హాలీవుడ్ మ్యాగజైన్‌లో దీపికా పడుకొణె



డెడ్‌లైన్స్ గ్లోబల్ డిస్‌రప్టర్స్ అనే హాలీవుడ్ మ్యాగజైన్ ప్రతీ ఏడాది.. ప్రపంచవ్యాప్తంగా వినోదరంగంలో రాణిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నటీనటుల జాబితాను విడుదల చేస్తుంది. ఇటీవలే విడుదల చేసిన ఈ ఏడాది జాబితాలో ప్రముఖ బాలీవుడ్ అగ్రతార దీపికా పదుకొణె చోటు దక్కించుకుంది. ఈ గౌరవాన్ని అందుకున్న ఏకైక భారతీయ నటిగా దీపిక నిలిచింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది. 'నటించిన సినిమా విజయం అందుకోవాలి, బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురవాలి, పాత్ర మెప్పించాలి, సినీ ప్రియులు కథనంతో పాటు సాగిపోయేలా కథలను ఎంపిక చేసుకోవాలి, అవార్డులు ప్రశంసలు దక్కాలి, మంచి స్థాయిలో ఉండాలి..ఇలా ఇవే ముఖ్యమంటారు కొందరు నటీనటులు. నా దృష్టిలో ముఖ్యమైనవి ఏమైనా ఉన్నాయంటే అది ఒక మంచి వ్యక్తిగా ఎదగడం, మంచి వ్యక్తులతో సమయం గడపడం, సెట్‌లోని అనుభవాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా గుర్తుచేసుకోవడం. ఇవే నాకు ముఖ్యం. ఇప్పుడీ గౌరవానికి కూడా కారణం అదే అని నా అభిప్రాయం'. ప్రపంచం చాలా చిన్నదై పోయిందని నేను అనుకుంటున్నా. సినీ రంగంలోని పరిశ్రమలన్నీ ఒక్కచోట చేరి ఈ ప్రపంచానికి గొప్ప కథలు చెప్పేందుకు సిద్ధమవుతున్నాయి. మనం చెప్పే కథల వల్లే ఈ ప్రపంచంలో మార్పులు వస్తున్నాయని నేననుకోవట్లేదు. ప్రేక్షకులు మెచ్చేలా, ఆశ్చర్యపోయేలా, ఆసక్తికరమైన కథలు మాత్రమే మనం చెబుతున్నాం. అదే జరుగుతుంది కూడా'. 'ఓం శాంతి ఓం' సినిమా కోసం నేను అసలు ఆడిషన్ ఇవ్వలేదు. 2007లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రంతోనే నేను బాలీవుడ్‌కి పరిచయమయ్యా. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఏ ఆడిషన్ చేయకుండానే నన్ను ఎంపిక చేశారు.అలా మొదలైన నా ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నా'. 'బాలీవుడ్‌లోనే కాదు హాలీవుడ్‌లోనూ నన్ను ప్రేక్షకుల ఆదరిస్తున్నారు. పదేళ్ల క్రితం నేను హాలీవుడ్ సినిమాలకు ఆడిషన్ ఇచ్చా. అక్కడంతా కొత్త విధానం. అక్కడి సినిమాలోని నటనకు తగ్గట్టు నేను ఫాన్సీ యాక్టింగ్ స్కూల్లో చేరలేదు, ఇంగ్లిష్ నటనలో శిక్షణ తీసుకోలేదు. కానీ ఒక్కసారి హాలీవుడ్‌లో అడుగుపెట్టిన తర్వాత ఇంగ్లిష్ సినిమాలకి తగ్గ నైపుణ్యాలను నేర్చుకున్నట్లు చెప్పారు.




# హీరామండి మరువలేని అనుభవం

**మనీషా కోయిరాలతో నటించడం అదృష్టం: సోనాక్షి**

ప్రస్తుతం 'హీరామండి'కు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన ఈ సిరీస్ ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి సిన్హా తన సహనటి మనీషా కొయిరాలకు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించారు. 'నాకు మనీషా అంటే ఎంతో ఇష్టం. 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్‌సిరీస్ మొత్తం చూసిన తర్వాత ఆమెకు క్షమాపణలు చెప్పాను. కొన్ని సన్నివేశాల్లో భాగంగా ఆమెతో దురుసుగా ప్రవర్తించాను. సిరీస్ చూశాక నేను వాటిని ఎలా చేయగలిగాను అనిపించింది. అందుకే సారీ చెప్పాను. ఆమె గొప్ప నటి. తన సహనటులను ఎంతో ప్రోత్సహిస్తారు. షూటింగ్ మొత్తం సరదాగా గడిపాం. అంత గొప్ప నటితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. మళ్లీ ఆమెతో నటించే రోజు కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు. ఇక సంజయ్ లీలా భన్సాలీ గురించి మాట్లాడుతూ.. 'ఆయన దర్శకత్వంలో నటిస్తే కష్టపడాల్సిన అవసరం లేదు. సీన్‌కు ముందే అన్ని విషయాలు చర్చిస్తారు. భన్సాలీ నన్ను మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప పాత్రను ఇచ్చినందుకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని చెప్పారు. 'హీరామండి'లో సోనాక్షీ ద్విపాత్రాభినయం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఆమె నెగెటివ్ ఛాయలున్న పాత్రల్లో కనిపించారు. వేశ్యల జీవితాల ఆధారంగా ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌లో మనీషా కొయిరాలా, అదితిరావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్ ఇతర కీలకపాత్రలు పోషించారు. దీనిపై బాలీవుడ్‌స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.




# రామోజీ ఫిల్మ్ సిటీలో మలేషియా సెట్టింగ్

**శరవేగంగా పుష్ప-2 షూటింగ్**

**ఐటమ్ సాంగ్ కోసం జాన్వీని ఒప్పించే ప్రయత్నం**

అనుకున్న తేదీ ఆగస్ట్ 15న ఎలాగైనా విడుదల చేయాలని 'పుష్ప 2' టీమ్ షూటింగ్ పూర్తి చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. అందుకు తగ్గట్టే రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అయితే ఐటమ్ సాంగ్ కోసం ఇంతవరకూ ఎవరినీ ఖరారు చేయలేదని తెలుస్తోంది. చివరకు జాన్వీ కపూర్‌ను ఒప్పించేలా డైరెక్టర్ సుకుమార్ ఉన్నట్లు టాక్. ఈ సినిమా కోసం మలేషియాలో కీలకమైన సన్నివేశాల్ని తెరకెక్కించాలనుకొన్నారు. అయితే ఇప్పుడు అంత టైమ్ లేదు. అందుకే హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీనే మలేషియాగా మారుస్తున్నారు. అక్కడ ఈ సినిమా కోసం ఓ భారీ సెట్ తీర్చిదిద్దారు. అక్కడే మలేషియాలో తెరకెక్కించాల్సిన సీన్స్ షూట్ చేస్తున్నారు. 'పుష్ప 2' షూటింగ్ ఎంత వేగంగా జరుగుతున్నా టీమ్‌ని రెండు విషయాలు ఇబ్బంది పెడుతున్నాయని తెలుస్తోంది. ఒకటి.. ఫహద్ ఫాజిల్ ఈ సినిమాకు డేట్లు కేటాయించడం లేదు. ఈ సినిమాలో ఫహద్ కీలక ప్రాత పోషిస్తున్న సంగతి తెలిసిందే. తనపై ఇప్పటికే కొంతమేర షూటింగ్ చేశారు. అయితే మరో 15 రోజుల కాల్షీట్లు అవసరం అయ్యాయి. కానీ ఫహద్‌కు ఉన్న బిజీ కారణంగా డేట్లు కేటాయించడం లేదు. మరోవైపు ఐటెమ్ సాంగ్ చేసే హీరోయిన్ సమస్య కూడా వెంటాడుతోంది. ఐటెమ్ గాళ్‌గా ఎవరిని తీసుకోవాలన్న విషయంలో ఇంకా ఓ క్లారిటీకి రాలేదని తెలుస్తోంది. చాలామంది అగ్ర కథానాయికల పేర్లు పరిశీలించారు. కానీ ఏదీ ఇంకా ఫైనల్ కాలేదు. ఎవరూ దొరకని పక్షంలో ఈ పాటని జాన్వీకపూర్‌తో చేయాలని భావిస్తున్నారట. ఈ విషయంలో ఈ వారంలో ఓ స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఇటీవల ' 2' నుంచి టైటిల్ సాంగ్ విడుదలైంది. మరో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com